గ్రామ కరణముల నియామిశస్తు
నయా పైసా జంత్రీ 1-2-3 భాగములు
ఇందులో 1 వ భాగం భూమిశిస్తులు, పన్నులకల జంత్రీ. 2 వ భాగం శీర్షములు. 3 వ భాగం యానిటు. 1, 2 భాగాలు కలిపి వడ్డీ లేకుండ ఇవ్వగా 1 వెంటు మొదలు 100 వరకు 1 నయా పైసా మొదలు 100 వరకు భూమిశిస్తులు లాండ్ రెవెన్యూ ఎన్యా కేమల్ పన్ను ఫసలీజాకి తీరువజా వివిధ తీరువల సుజరాలు సులభముగా నయా పైసాలో తెలుపు జంత్రీ. రు. 4/-
బాలసరస్వతి బుక్ డిపో, కర్నూలు, మద్రాసు-1

Regd. No M 1118

సంపుటం 46 సంచిక 329

ఆంధ్రపత్రిక

FOUNDER DEEDHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 1-3-1960 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

సుప్రసిద్ధ ఆయుర్వేద ఔషధాలు
బాలి
స్త్రీ పురుషులు లబించును
కేటలాగు సులభ ఉచితం
సర్వ మహిళలకు
స్త్రీ రోగ చికిత్స
జి.వి.రెడ్డి & కో గోపాలపురం REGD. తూ.గో. జిల్లా

సరిహద్దు వివాదంపై ఏప్రిల్‌లో భారత్-చైనా ప్రధానుల సమావేశం

త్వరలోనే తేదీ నిర్ణయం: రాజ్యసభలో నెహ్రూ ప్రకటన

ఆహ్వానాన్ని చౌ అంగీకరించినందుకు ప్రధాని హర్షామోదాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: చైనా-భారత సరిహద్దు వివాదాంశాలపై చర్చలకు రమ్మని తాను పంపిన ఆహ్వానాన్ని చైనా ప్రధాని శ్రీ చౌ-ఎన్-లై ఆమోదించినందుకు ప్రధాని నెహ్రూ నేడు హర్షామోదాలు ప్రకటిస్తూ, ఏప్రిల్ నెలలో ఈ సమావేశానికి అనువగు తేదీ త్వరలోనే నిర్ణయంకాగలదని ప్రకటించారు.

శ్రీ చౌ-ఎన్-లైనుండి వచ్చిన లేఖ పాఠాన్ని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభ సభ్యులకు అందజేస్తూ ఇక్కడ చైనా రాయబారి కార్యాలయంవారు ఇప్పటికే ఈ లేఖ విశేషాలను ప్రచురించారని చెబుతూ ఇలా అన్నారు:

"భారతదేశానికి రావలసిందని నేను పంపిన ఆహ్వానాన్ని ప్రధాని శ్రీ చౌ-ఎన్-లై ఆమోదించినందుకు (హర్షధ్వానాలు) వారితో సంతోషం వుందని చెప్పడం మినహా నేనిప్పుడు చెప్పవలసిన దేమీ లేదు. నేను వ్రాసిన లేఖలో మార్పులు చివరలో రావాలని సూచించాను కాని, మార్పులు తొలి చివరలో రావాలని, ఏప్రిల్ నెల అనువైనదని ఆయన సమాధానపు లేఖలో వ్రాసివున్నారు. ఆయ ఏప్రిల్ లో రావడం కూడా మనకు యిష్టమే.

"ఇప్పటికి జరిగిన ఏర్పాట్లప్రకారం ఏప్రిల్ నెల చివరలో నేను లండన్‌లో జరగనున్న కామన్వెల్త్ ప్రధానుల సభలో పాల్గొనడానికిగాను బహుశా బయలుదేరి వెళ్ళవచ్చు. అది కూడా ఏప్రిల్ నెల చివర నుండి రెండుగా జులైలో జరుగుతుంది. కనుక ఏప్రిల్ నెలలోనే మా సమావేశానికి అనువగు తేదీ నిర్ణయం త్వరలో జరగగలదని ఆశిస్తున్నాను."

దానిపై సమ్యానిస్టుపక్షం నాయకుడు శ్రీ ఘోష్ మాట్లాడుతూ ఇప్పుడు జరిగినదానికి శ్రీ నెహ్రూను, శ్రీ చౌ-ఎన్-లైని అభినందించవలసివుందన్నారు. అసమావేశం జరగాలని, అది జయప్రదం కావాలని అందరూ కోరాలన్నారు.

భారత ప్రధాని ఆహ్వానాన్ని చైనా ప్రధాని ఆమోదించారనే వుయ్యాలరాతి ఎనిమిది గంటలకు న్యూఢిల్లీలో తెలియవచ్చినా ఆ కొత్త వాణి ఢిల్లీ కేంద్రాన్ని చిరాత్రి తొమ్మిది గంటలకు చెప్పేవారలలో దీని సంగతి చెప్పలేదని ఫిర్యాదు చేశారు. అయితే రాత్రి తొమ్మిదన్నరకు లండన్‌నుంచి బి. బి. సి. వార్తలలో చెప్పారని ఉదాహరిస్తూ ఈ వార్త ప్రసారం గురించి ఆ కొత్త వాణికి ఏమైనా ఆదేశాలు పంపారా అని ప్రశ్నించారు.

దీనికి ప్రధాని సమాధానం చెబుతూ తమ ఆదేశంమీద నే ఆ వార్త ఆ కొత్త వాణి చెప్పలేదని, ఈ లేఖను ముందుగా పార్లమెంటుకు అందజేయాలని తాము భావించామని వివరించారు.

ఆల్జీరియా భవిష్యత్తు

ప్రజలే నిర్ణయించుకోవాలని డిగాల్

మాంట్ పెల్లిర్ (ఫ్రాన్స్), ఫిబ్రవరి 28: ఆల్జీరియా ప్రజలు — స్త్రీలు, పురుషులు — యథేచ్ఛగా, చిత్తశుద్ధితో తమ కిష్టమైన భవిష్యత్తును తామే నిర్ణయించుకోవాలి. అయితే ముందుగా అక్కడ శాంతి ఏర్పడితీరాలి" అని ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్ అన్నారు.

ఆల్జీరియా నిర్వాసితులు కాలి లేకుండా పూర్తిగా ఒక కొత్త జీవితాన్ని తాము పొందించుకోడానికి ఆల్జీరియా సంతరణం కట్టుకొన్నది. ఈ గుర్తింపును ఫ్రాన్స్ గ్రహించరాదని. ఆల్జీరియాకు తన్పిడతో అవసరమైన కొన్ని ప్రాథమిక హక్కులు తీసుకోకూడదు ఎవరనగలరు? ఆల్జీరియా స్త్రీలు, పురుషులు తమ భవిష్యత్తును యథేచ్ఛగా తామే నిర్ణయించుకోవాలి. ఇందుకు అక్కడ ఉన్న ప్రభుత్వం తోడ్పడుతుంది. అరాజకం, విప్లవం పెరుగకుండా నివారిస్తుంది" అని డిగాల్ అన్నారు.

దక్షిణాఫ్రికా సరుకులకు బ్రిటన్‌లో బాయికాట్

జాతి విచక్షణ విధానానికి నిరసన: సభలో కొటాట

లండన్, ఫిబ్రవరి 28: దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతుల విధానానికి నిరసనగా ఆ దేశపు పదార్థాలను కొనడం నిలిపివేయాలని బాయికాట్ చేయాలని బ్రిటిష్ లేబరుపార్టీ ఉద్దేశించిన ఉద్యమం ప్రారంభించి సమావేశాలు నేడు బ్రైఫాల్గ్ లో జరిగిన సభలో కొట్లాట జరిగింది. తొమ్మిదిమందిని అరెస్టుచేసి, దుర్భాషలాడినందుకు, గుగుసుగా ప్రవర్తించినందుకు పోలీసులు కేసులు పెట్టారు.

లేబరుపార్టీ ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తూ నిరసన తెలియజేయడానికిగాను వితవాద పక్షానికు చెందినవారు, తదితరులు ఈ సభలో చేరక మానేశారు. వారిలో యిద్ధకాలపు భావిపక్ష అనుకూల నాయకుడు పర్. ఆస్వాల్డ్ మోస్లీ అనుచరులు కూడా వున్నారు. తమ్మ రంగజాతుల విధానాన్ని కొనసాగించ ప్రయత్నాలను ప్రచారాన్ని తీవ్రంగా నిరసిస్తున్నారు.

బ్రైఫాల్గ్ స్క్వేర్ లో జరిగిన ఈ సభలో 10,000 మంది పాల్గొన్నారు. ఈ సమావేశకర్తలు ఒక రైవ ఫౌనరీ ట్రెవర్ హడ్సిల్ పనిమాట్లాడుతూ "జార్జి వ్యాలతో ఈ సభను చెడగొట్టాలనే ప్రయత్నం జరగవచ్చు. ఇది పూర్తిగా అహింసా ఉద్యమం. కనక మీమీద ఎవ్వరు చెయి చేసుకున్నా మీరు మాత్రం ప్రతిహింసకు దిగవద్దు" అని విజ్ఞప్తి చేశారు.

లేబరుపార్టీ నాయకుడు శ్రీ గెట్ స్కెల్ ప్రసంగిస్తూ వుండగా అడ్డుచుకుతూ తిరుగుతున్న మోటారు వ్యాన్లు నుంచి కొందరు ఆఫ్రికనేర్లు చెప్పారు అంటూ పాటలు పాడారు.

సభలో శాంతిని కాపాడడానికి ప్రత్యేక పోలీసులను ఉపయోగించారు. బాయికాట్ ఉద్యమానికి అనుకూలంగా వ్యతిరేకులమధ్య ఘర్షణ జరిగింది.

దాదాపు 2,000 మంది మధ్య ఇదేని ప్రాంతంలో ఇదు పూర్తిగింపుగా బయలుదేరి దక్షిణాఫ్రికా సరుకులను బాయికాట్ చేయాలని, కనీసం వేతనాలు చేయగు ఉద్యోగులకు లేదగ్గ స్థితి వాయకుడు శ్రీ ఫ్రెడ్ స్కిల్ నాయకత్వం వహించారు. ఈ పూర్తిగింపు తిరువాత బ్రైఫాల్గ్ స్క్వేర్ లో బహిరంగసభ జరిగింది.

లేబరుపార్టీ ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని బ్రిటిష్ కార్మికసంస్థలకు చెందిన ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సమర్థిస్తున్నది. "దక్షిణాఫ్రికా సరుకులు కొనవద్దు" అంటూ పూర్తిగింపులలోనివారు పదాలు పాడారు. ఒక యువకుడు బ్రైఫాల్గ్ స్క్వేర్ లో బ్రహ్మాండమైన వెల్సన్ ఎగ్రహం మీదకు ఎక్కి, "దక్షిణాఫ్రికా అండగా నిలబడాలి" అని కేకలు పెట్టాడు, వెంటనే పోలీసులు అతని దించివేశారు.

దక్షిణాఫ్రికాలో జాతివిచక్షణావిధానానికి వ్యతిరేకత్వాలని బ్రిటిష్ ప్రజలు హృదయపూర్వకంగా కోరుతున్నారనడానికి ఈ ఉద్యమం ఒక చిహ్నమని సభలో ఉపన్యసించిన నాయకులు చెప్పారు.

ప్రధాన మంత్రి హర్షామోదాలు

ఎప్రిల్ నెల చివరలో నేను లండన్‌లో జరగనున్న కామన్వెల్త్ ప్రధానుల సభలో పాల్గొనడానికిగాను బహుశా బయలుదేరి వెళ్ళవచ్చు. అదే కూడా ఏప్రిల్ నెల చివర నుండి రెండుగా జులైలో జరుగుతుంది. కనక ఏప్రిల్ నెలలోనే మా సమావేశానికి అనువగు తేదీ నిర్ణయం త్వరలో జరగగలదని ఆశిస్తున్నాను."

దానిపై సమ్యానిస్టుపక్షం నాయకుడు శ్రీ ఘోష్ మాట్లాడుతూ ఇప్పుడు జరిగినదానికి శ్రీ నెహ్రూను, శ్రీ చౌ-ఎన్-లైని అభినందించవలసివుందన్నారు. అసమావేశం జరగాలని, అది జయప్రదం కావాలని అందరూ కోరాలన్నారు.

భారత ప్రధాని ఆహ్వానాన్ని చైనా ప్రధాని ఆమోదించారనే వుయ్యాలరాతి ఎనిమిది గంటలకు న్యూఢిల్లీలో తెలియవచ్చినా ఆ కొత్త వాణి ఢిల్లీ కేంద్రాన్ని చిరాత్రి తొమ్మిది గంటలకు చెప్పేవారలలో దీని సంగతి చెప్పలేదని ఫిర్యాదు చేశారు. అయితే రాత్రి తొమ్మిదన్నరకు లండన్‌నుంచి బి. బి. సి. వార్తలలో చెప్పారని ఉదాహరిస్తూ ఈ వార్త ప్రసారం గురించి ఆ కొత్త వాణికి ఏమైనా ఆదేశాలు పంపారా అని ప్రశ్నించారు.

దీనికి ప్రధాని సమాధానం చెబుతూ తమ ఆదేశంమీద నే ఆ వార్త ఆ కొత్త వాణి చెప్పలేదని, ఈ లేఖను ముందుగా పార్లమెంటుకు అందజేయాలని తాము భావించామని వివరించారు.

నేపాల్‌లో కొంత భాగం చైనావశం

భాట్మాండు, ఫిబ్రవరి 28: చైనా వారు నేపాల్‌లో ప్రవేశించి కొంత భాగం ఆక్రమించుకొన్నారని తమ లోగడ చేసిన ఆరోపణలను ధృవపరుస్తూ గూర్ఖాపరిషత్ నాయకుడు భారత్ పంషీర్, నేపాల్ ప్రధానమంత్రికి విజ్ఞాపనం పంపినట్లు తెలిసింది.

తూర్పు నేపాల్‌లో కొంతభాగం చైనావశంలో వున్నదని చైనా రెవిన్యూ లెక్కలు, సర్వేయర్లు ఆధారాలతో తనకు తెచ్చారని శ్రీ పంషేర్ చెప్పారు.

సాంకేతిక సంస్థలలోని అధ్యాపకుల జీతాల పెంపు

ప్రభుత్వ నిర్ణయం: శ్రీ కబీర్ ప్రకటన

సౌత్ పోర్ట్, ఫిబ్రవరి 28: సాంకేతిక విద్యాసంస్థలలోనూ, పారిశ్రామిక శిక్షణసంస్థలలో పనిచేసే అధ్యాపకుల జీతాలు పెంచాలని అఖిలభారత సాంకేతిక విద్యాసంఘం చేసిన విజ్ఞప్తులను ప్రభుత్వం పరిశీలించింది. ఆ విధమైన అఖిలభారత పరిమితులలోని వారితో సమానంగా ఈ అధ్యాపకులకు కూడా జీతాలు పెంచాలని కేంద్ర ప్రభుత్వ శాస్త్రీయ సాంస్కృతిక శాఖామంత్రి హుమాయూన్ కబీర్ ఇవాళ వెల్లడించారు.

ఇక్కడ జరిగిన సయిల్ టెక్నాలజీ కళాశాల వజ్రోత్సవాలను ప్రసంగం చేస్తూ పైవిషయాలు తెలిపారు. ఆ కళాశాల నుండి, ప్రతి సంవత్సరం, ముగ్గురు మంది ముఖ్యం అధ్యాపకులు కొనగా ఉన్న సాంకేతిక శిక్షణ సంస్థలలోకి, బోధకులుగా రావడమున్నారు. పరిశోధనలలో విశేషఅనుభవం గలవారు పార్ట్ టైం లెక్చరర్లుగా పనిచేసి కొంతమేరకు కొంతకాలమైనా, ఢిల్లీ బాగుంటాయి. అవామ్మదాబాగులలో ఈ ఏర్పాటు జరుగుతుందని కబీర్ తెలియజేశారు.

బంగారాన్ని ప్రోగుచేసే ఆలోచన లేదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: ప్రస్తుత పరిస్థితులలో, హామీ పత్రాలిచ్చి దేశంలో బంగారాన్ని ప్రోగు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ భగత్ వారాలలో పార్లమెంట్‌లో చెప్పారు.

గుంటూరులో పాలిటెక్నిక్

జూన్‌నుంచి ప్రారంభం

గుంటూరు, ఫిబ్రవరి 29: ఈ ఏడాది జూన్ నెల నుంచి గుంటూరు పాలిటెక్నిక్ విద్యాలయం ప్రారంభమవుతుందని విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. ఎల్. పి. సత్యనారాయణ ఇవాళ ఇక్కడ జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో వెల్లడించారు.



సోవియట్ వ్యవసాయమంత్రి వి. వి. మాట్లికివిచ్ ఫిబ్రవరి 26 న ఆంధ్ర రాజధానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ సత్యనారాయణరాజు ప్రభృతులు స్వాగతమిచ్చారు.

అగ్నిప్రమాదంలో ముగ్గురు స్త్రీల మృతి

వెయ్యి ఇళ్లు, అయిదు పశువులు దగ్ధం: మందసాలో దుస్సంఘటన

విజయవాడ, ఫిబ్రవరి 28: శ్రీకాకుళం జిల్లా మందసా గ్రామంలో శివరాత్రి మధ్యాహ్నం బ్రహ్మాండమైన అగ్నిప్రమాదం సంభవించిందనీ, ఈప్రమాదంలో ముగ్గురు స్త్రీలు మరణించారనీ, ఎనుపపశువులు, వెయ్యి ఇళ్ళు దగ్ధమైపోయాయనీ, ఆ జిల్లా స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ కె. మాధవకృష్ణచౌదరిగారు నేడు సమాచారం అందించారు.

మొదట నాకలిచేట లోని ఇళ్ళు అంటుకున్నాయి. క్షణమాత్రంలో గ్రామమంతా వ్యాపించాయి. రేపటి సుందికైనా ప్రజలు నిరాశ్రయులయ్యారు. సుమారు 8 లక్షలు విలువ చేసే ఆస్తి నష్టం అయి ఉంటుందని అంచనా.

ఈవార్త అందగానే స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ జి. లచ్చన్న మందసాకు బయలుదేరి వెళ్ళారు. ముగ్గురు స్త్రీలకు శరీరాలు కాలటంవల్ల గాలి పీల్చుకునే వీలుకలగక పోవటంవల్ల మరణించారనీ ఐదు పశువులు దగ్ధమైపోయాయనీ ఆయన తెలిపారు.

హరిసర్వోత్తమరావు కాలధర్మం

ప్రముఖ దేశభక్తుడు

మద్రాసు, ఫిబ్రవరి 29: శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు ఇవాళ మధ్యాహ్నం 3-30 గంటలకు స్వర్గస్థులైనారని తెలియజేయటానికి చింతిస్తున్నాం. వీరివయస్సు 77 ఏళ్ళు.

మనకున్న స్వాతంత్ర్యోద్యమ కాంగ్రెసు నాయకులలో శ్రీ హరిసర్వోత్తమరావుగారు ప్రముఖులు.

జననం 1883 సెప్టెంబరు. బి. ఎ. (మద్రాసు) ఎం. ఎ. (మద్రాసు). విజ్ఞానచంద్రికా గ్రంథమండలి సాహకులు. పంచాయతీ పంపాదకులు 1906-7 1907-1908 స్వరాజ్య పత్రికకు సంపాదకులు. రాజమహేంద్రవరం వాసినందుకు మూడేళ్ళు ఖైదు 1908-11 ఆంధ్రమహాసభ అధ్యక్షులు 1916. మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా 1920-26 వరకు వున్నారు. ఆంధ్రచరిత్రగ్రంథాలయ సంఘాధ్యక్షులు 1936 నుంచి. దక్షిణ భారత వయోజనవిద్యా సంఘాధ్యక్షులుగా 1946-47 నుంచి 1950 వరకు వున్నారు. అఖిల భారత గ్రంథాలయ సంఘములకు కార్యనిర్వాహక సభ్యులు. తెలుగు విజ్ఞాన సర్వస్వము సంఘ సభ్యులు. వీరు కొంతకాలం తెలుగులోలో ఆంధ్ర పత్రికకు సంపాదకులుగా పనిచేశారు.

వీరు అనేక రచనలు చేశారు. వానిలో అభినవాంధ్ర లింకన్ చరిత్ర, ఢిల్లీ దర్బారు, ప్రభుత్వము, చైనా జపాన్ ప్రభుత్వము, గ్రీసు చరిత్ర ముఖ్యమైనవి కలవు. వీరు ప్రస్తుతము ఏకైక కుమార్తె అయిన శ్రీమతి ద్వారకాబాయి పార్థసారథి గారింట్లో వుంటూ వున్నారు. మరణ సమయములో కుమార్తె, అల్లుడు దగ్గర వున్నారు.

రష్యా చేభారత దేశపు వస్త్రాలు కొనుగోలు

ఇచ్చిన అప్పులమీద వడ్డీగా పొందే మొత్తాలతో ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: సోవియట్ ప్రభుత్వం ఈ ఏడాది భారతదేశం నుంచి వస్త్రాలు కొనడానికి ఆలోచనలు చేస్తున్నదని ఉప ఆర్థిక మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

రష్యా మాపివపరతతిని పాక్యాంగానూ పెట్టి పంచవర్షప్రణాళికలో ఎంతభాగాలు ఎగుమతులు పెంచడం ద్వారా భర్తీ చేశాడో ఇందు కంత భారతవస్త్రాలు కొనడానికి రష్యానుంచి మాదనలు ఏవైనా వస్తాయా అని డా. రామ్‌భాగ్ సింగ్ అడిగిన ప్రశ్నకు శ్రీ భగత్ సమాధానం చెబుతూ నడీల కింద రష్యాకు ఇంతవరకు కోటిరూపాయలు చెల్లించారని, మొత్తం ఈ వస్తు ఎగుమతులు పెంచడానికి విని యోగించాలని వివరించారు.

సోవియట్ రష్యాకు భారతదేశం నుంచి ఎగుమతులు నానాటికి పెరుగుతున్నవి. కొన్ని సంవత్సరాలకిందటి వరకు కోటిన్నర రూపాయల ఎగుమతులు ఎగుమతి కాగా 1959 లో 27 కోట్ల 61 లక్షలు కిమ్మరులుచేసే వస్తువులు ఎగుమతి అయినవి.

ప్రశ్న: గత చేతివస్త్రాలను రష్యాకు ఎగుమతి చేసే యోచనలు వున్నాయా?

సమాధానం: రష్యాలోగాని కేంద్ర వాణిజ్య శాఖవారు ఈ విషయం పరిశీలిస్తారు.

తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణ

రాష్ట్ర శాసనసభలో ప్రశ్నలు

హైదరాబాద్, ఫిబ్రవరి 29: సహకారం, ధర్మదాయశాఖామంత్రి శ్రీ కొల్లూరి చెంచయ్య ఇవాళ శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానము ఇస్తూ హిందూయేతరులు దేవాలయాలయందు విశ్వాసముగలవారిని ధర్మకర్తలుగా నియమించటమే ప్రభుత్వవిధానమనీ, చట్టము యొక్క లక్ష్యము కూడా అదేనని అన్నారు. లెక్కలను చూడటమేగాక, ఆరాధనలు, అర్చనలు సరిగా జరిపించవలసిన బాధ్యత కూడా ధర్మకర్తలపైన వుందని మంత్రి చెప్పారు.

శ్రీ యం. రాజేశ్వరరావు ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి ఇంకా ఇలా తెలియజేశారు: "తిరుమల తిరుపతి దేవస్థానం ప్రస్తుతపుకమిషనర్ 1949 సంవత్సరంలో చార్జీ తీసుకున్నారు. ఈ దేవస్థానము తీర్థక్షేత్రపు ఆఫీసు ఉద్యోగము ప్రత్యేకమైన ఉద్యోగము. ఇది ఏ తరగతి ఉద్యోగము క్రిందకు రాదు. అందువలన మామూలుగా జరిపే సమ్యానిగాదు. అయితే కొద్ది మార్పులతో ఇతర ధర్మదాయాల ఎగ్జిక్యూటివు ఆఫీసర్ల ఉద్యోగ నియమనలు ఈ ఉద్యోగానికికూడా వర్తిస్తాయి.

తిరుపతి దేవస్థానం చరాస్తి విలువ 1949 జూన్ 60 నాటికి రు. 8715468 లు వుంది. 1959 అక్టోబరులో దేవస్థానం సూపరింటెండెంటు నలుగు వాహనములు, లాంటి చరాస్తిని తనఖీ చేశారు. తిరుమల దేవస్థానము ట్రస్టులలో తనఖీ విధానము ఇప్పుడిడింది. ఆ వివరాలు మీకు అందజేయబడివున్నాయి యాత్రికులు సమర్పించే బంగారు వెండి వస్తువులను అప్పుడప్పుడు వేలంవేస్తూ వుంటారు.

దేవస్థానములు తిరుపతి దేవస్థానము లోగోలు, నగలు వాణ్యం మొదలయిన నలువగల వస్తువులను భద్రపరచే విషయమై ప్రభుత్వంవారు కొన్ని నిబంధనలను నిర్ణయించివున్నారు. 1951 సంవత్సరపు హిందూమత ధర్మదాయాల చట్టము 84 సెక్షన్ 82 (1) క్రింద రికార్డులు, నగలు, డబ్బు, నిధులు తదితర ఆస్తిపాస్తులను భద్రంచేయవలసిన బాధ్యత తిరుమల తిరుపతి దేవస్థానము ఎగ్జిక్యూటివు ఆఫీసరుపైన వుంది. ఇప్పటి ఏర్పాట్లు తృప్తికరముగా వున్నంగున ప్రత్యేకముగా తనిఖీ ఏర్పాటుచేయవలసిన అవసరంలేదు.

తిరుపతిలో ఆనందనిలయం విమానమునకు బంగారు పూతపూయించుటకు రు. 16,70,000 లు ఖర్చు అయింది. పాత బంగారు పూత తీసివేసి విలువ రు 9,58,008 లు. ఈ బంగారు పూత కార్యక్రమాన్ని ఒక ప్రత్యేక ఉద్యోగి అజమాయిషీ చేశారు.

దేవస్థానం నగల పాంకతిక సంఘం సలహాతో నగల విలువకట్టే వారొకరు ప్రత్యేకోద్యోగికి సహాయంగా వున్నారు. ఈ సంఘంలో శ్రీ పుమ్మడి పాండురంగయ్యశెట్టి, శ్రీ రతీలాల్ పటేల్, శ్రీ నాదెళ్ల సంపత్తుశెట్టి ప్రముఖ నగల వర్తకులు సభ్యులుగా వున్నారు. పాతకాలపునుండి బంగారం చేతుచేసేవని చేప్పారో ఆజమాయిషీ క్రింద నగల విలువ కట్టేవారు. మరొక దేవస్థానం ఉద్యోగి సహకారంతో

(4 వ పేజీ చూడుడు)

భాయీ సాబ్

"గుడ్డు, పాలు, యాపిల్స్, నారింజపండ్లు, టొమాటోలు, తేనె మొదలైనవాటితో పుష్టికరమైన ఆహారం తిన మన్నారు పెద్దలు. అయితే, వెర్రివెంగళప్పలు, నేను మహారాజాను కాదనీ, మామూలు గుమాస్తానని మరిచిపోయినట్లున్నారు!"

ప్రకటన

పెనుమంట్రలో (ప. గో. జిల్లా) ఆంధ్రపత్రిక, పవిత్ర వార పత్రిక, భారతులను వారి స్వంత బ్యాన్లపై విక్రయించుటకు ప్రత్యేకముగా శ్రీ కె. రామకృష్ణారెడ్డిదారిని 1-3-60 నుండి నియమించడమైనది.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

DA-593 (26)/22.2-60

ప్రకటనకు సవరణ

విలింగ్‌డన్ హాస్పిటల్ సన్నింగ్ హోమ్ న్యూఢిల్లీ వారి

తే 22-2-60 వ ఆంధ్ర పత్రికలో చేసిన పై పెంబరు ప్రకటనలో అన్యార్థులనుండి దరఖాస్తులను తిసుకొను ఆఖరు తేదీ 25-2-60 గా ప్రకటించబడినది. ప్రస్తుతం 8-3-60 తేదివరకు పొడిగింపబడినది.

ప్రకటన

ఈ దిగువ సంతకము చేసినవారిచే తే 15-3-60 వ ఉదయం 10 గంటలకు ఒంగోలులోతాలూకా కోనపుప్పలగ్రామంలో పొలుపుఫ్యాక్టరీవద్ద ఫ్యాక్టరీ సామానులు ఇంజన్లు వగైరా ఫ్యాక్టరీ సామానులు వేలం జరుగును. వివరములు కోనవలసిన వారు ఒంగోలులోతాలూకాఫీసులో తెలిసికొనవచ్చును. కొనవలచినవారు. వేలం సమయములో హాజరుగా వసినదిగా కోరబడుచున్నారు. Initial deposits కట్టవలసియుండును, వేలం కొగా పాట మొత్తంలో ¼ వంతు చెల్లించవలెను. శ్రీ పి. జగన్మోహనరావు, తిహసీల్దారు, ఒంగోలు.

గుంతకల్లు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

గుంతకల్లు మునిసిపాలిటీకి 1960-61 సం॥లకు ఈ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు నియమిత ఫారములలో 10-3-60 తేది గురువారం సాయంత్రం 4 గంటల వరకు మునిసిపల్ కమీషనరు వారిచేగాని, లేక వారి అనుమతి పొందిన వారిచేగాని తీసికొనబడును. టెండరు ఫారము 1 కి రు. 1-0-0 మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి, పొందవచ్చును. తిదితిరి కిషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును డిపాజిట్లు రు.

1. ప్రింటింగు మరియు బైండింగు 25/-
2. స్టేషనరీ సామానులు 50/-
3. కిరోసిన్ విధిలాంతర్లకు సంబంధించిన సామానులు కిరసనాయిలు 50/-
4. ఆరోగ్యశాఖకు సంబంధించిన వస్తువులు అనగా చీపుర్లు, బుట్టలు మొదలగునవి 25/-
5. పన్నులు 10/-
6. మోటారు ఆయిల్సు, రబ్బరు ట్యూబులు, వాల్కనైజింగు 100/-
7. పశువులకు లాడములు కొట్టుట 10/-
8. ఆస్పత్రిలోని ముఠీకి దుస్తులు వుతుకుట 10/-
9. పశువులకు గడ్డి, చొప్ప, వేరుశెనగపొట్టు, మొదలగునవి సప్లయి చేయుట 10/-
10. ఆస్పత్రులకు పత్యపు పదార్థములు (Diet articles) 50/-
11. సైకిళ్లకు, బండ్లకు బిళ్లలు సప్లయి చేయుట 5/-

టి. వి. గురుమూర్తి,
మునిసిపల్ కమీషనరు.
మునిసిపల్ ఆఫీసు, గుంతకల్లు.

Statement about ownership and other particulars about newspaper

ANDHRAPATRIKA DAILY

1. Place of Publication: 6&7, Thambu Chetty St., Madras-1.
2. Periodicity of its publication: Daily except sundays
3. Printer's Name: Sri S. Radhakrishna
   Nationality: Indian
   Address: 6&7, Thambu Chetty Street, Madras-1.
4. Publisher's Name: Sri S. Radhakrishna
   Nationality: Indian
   Address: (As above)
5. Editor's Name: Sri S. Sambhu Prasad
   Nationality: Indian
   Address: 29, Chamier's Road, Adyar, Madras-28.
6. Names and addresses of individuals who own the newspaper and partners or share-holders holding more than one per cent of the total capital.

NAME	ADDRESSES
1. Mr. S. Sambhu Prasad	29, Chamier's Road, Adyar, Madras-28.
2. Mrs. S. Kamakshamma	Do
3. Mr. S. Nageswara Rao	Do
4. Mr. S. Radhakrishna	6 & 7, Thambu Chetty Street, Madras-1.

I, S. Radhakrishna, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

(Sd) S. RADHAKRISHNA,
Signature of Publisher.
27-2-1960

సహకార సేద్యంవల్ల ఉత్పత్తి పెరగకపోగా తగ్గడం తథ్యం

పశ్చిమగోదావరిజిల్లా స్వతంత్రపార్టీ సదస్సులో రాజాజీ హెచ్చరిక

ఏలూరు, ఫిబ్రవరి 27: సహకార వ్యవసాయాన్ని ప్రవేశపెట్టటం ద్వారా అధికపంటలు పండించవచ్చునని కాంగ్రెసుపార్టీ ఆశిస్తోందనీ, నిజానికి ఈ రకం వ్యవసాయంవల్ల పంటలు పెరుగకపోగా తగ్గటం తథ్యమనీ, స్వతంత్రపార్టీ స్థాపకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నేటి మధ్యాహ్నం ఇక్కడ ఏర్పాటైన జిల్లా స్వతంత్రపార్టీ సదస్సులో ప్రసంగిస్తూ చెప్పారు.

శ్రీ స్వతంత్రపార్టీ కార్యవర్తి శ్రీ టి. కృష్ణమ్మ సదస్సును అగ్రతాంబూలం వహించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ పి. వి. కోటేశ్వరరావు సభికులను స్వాగతం చెప్పారు.

శ్రీ ఎం. రామశాస్త్రి సదస్సును ప్రారంభిస్తూ, ప్రభుత్వం అనుసరిస్తూ భూ స్వామ్య సంస్కరణల విధానాన్ని, సహకార వ్యవసాయం పథకాన్ని విమర్శించారు.

శ్రీ కృష్ణమ్మ తమ అధ్యక్షోపన్యాసంలో కాంగ్రెసు పార్టీ సామ్యవాద విధానాన్ని గర్హించారు. ప్రస్తుత ప్రభుత్వంలోఉన్న అవినీతిని వివరించి, వచ్చే ఎన్నికలలో స్వతంత్ర పార్టీని బలపరచవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కృష్ణా జిల్లా స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ సుంకర సత్యనారాయణ, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను తెల్పారు.

రాజాజీ తమ ఉపన్యాసంలో ఇంకా ఇలా చెప్పారు: "ప్రస్తుత ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చిన ఉద్యమమే స్వతంత్రపార్టీ. ఈ పార్టీకి సంబంధించిన 21 సిద్ధాంతాలను శ్రీ సుంకర సత్యనారాయణ వివరించారు. ప్రధాని శ్రీ నెహ్రూ వీటిని శ్రద్ధగా పరిశీలించి ఉంటే బాగుండేది. అప్పుడు ఆయన స్వతంత్ర పార్టీని వ్యతిరేకించేవారు కాదు."

"ఇంట్లో అద్దెకుంటున్న వ్యక్తి ఇలు ఖాళీ చెయ్య నంటున్నట్లుగా ఇప్పటి ప్రభుత్వం అధికారం విమానం చేసుకుంటోంది. అందువల్లనే ప్రణాళికలను రూపొందించి, వీటిని అమలు చెయ్యటం పూర్తిఅయ్యేవరకు తమను అధికారంనుంచి దింపివేయటం తగదని ప్రజలకు చెబుతున్నారు."

"ప్రధానమంత్రికి ఆయన పార్టికి విభేదాలు ఏమీ లేవు. స్వయంగా ఆయనదు రాశాపరుడు కాదు. అధికారం కావాలనిగాని, ఉన్న అధికారాన్ని వదులుకోరాదనిగాని ఆయనకు లేదు. కాని కాంగ్రెసుపార్టికి గురారి ఉన్నది. దానికి అధికారం కావాలి. ప్రధానమంత్రి తన పార్టీకి విధేయుడు. ఇంట్లో అద్దెకు ఉంటున్న వ్యక్తికి ఇంట్లో ఉండాలని లేదుగాని, అతని భార్యాపిల్లలు మాత్రం అక్కడే ఉండాలని అనుకుంటున్నారు. ఈ పరిస్థితులలో అధికారాన్ని చేపట్టగల మరొక ప్రతిపక్షం ఉంటే తప్ప, ఇప్పటి ప్రభుత్వం శాశ్వతంగా ఉంటుంది. కాంగ్రెసుపార్టియే చిరస్థాయిగా అధికారంలో ఉండాలని పిరుగోరుతున్నట్లయితే నా అభ్యంతరం ఏమీలేదు. కాని ఇది ప్రభుత్వానికే శ్రేయస్కరం కాదు. ఒకపార్టీ ఎల్లప్పుడు అధికారంలో ఉంటే నియంతృత్వానికి ప్రజలు లోనవుతుంది. ఎక్కువకాలం అధికారంలో ఉంటే మంచినునికి, చెడ్డవాడు అవుతాడు."

కాంగ్రెస్ ఒకప్పుడు మంచిదే

"కాంగ్రెసుపార్టీ వినకమంచి పార్టీగానే పనిచేసింది. అప్పుడు నేను ఆ పార్టీలో ఉన్నాను గనుక ఇట్లా చెప్పటం లేదు. ఆ నాడు కాంగ్రెసువారులు గౌరవనీయులని, మంచి వారని అందరికీ తెలుసు. అసలు ఖద్దరు వస్త్రాలు ధరించిన వారంతా నిజాయితీపరులే నన్నభావం ప్రజలకు ఉండేది. కాని ఇప్పుడా పరిస్థితి తలక్రిందులైంది. ఇప్పుడు కాంగ్రెసుపార్టీ కలుషితం అయింది. మరల కాంగ్రెసులో చేరాలంటే వృత్తులు, ఉద్యోగాలు విరమించుకోవలసి వస్తేనే. అల్లాచేరినవారిని ప్రజలు గౌరవించేవారు. ఈ రోజున రాజకీయాలలోకూడా ఒకవృత్తిఅయింది. ప్రతి కాంగ్రెసువాది తనకు తనపార్టీ వల్ల ఏ ప్రయోజనం కలగనున్నదో తెలుసుకోగోరుతున్నాడు. ఎందరో కాంగ్రెసు కార్యకర్తలు ధనవంతులయ్యారు. వీరికి ఈధనం ఎల్లావచ్చిందా విచారించే నాధుడులేడు. కొనిఉద్యోగి ఎవరైనా డబ్బుసంపాదిస్తే, ఆ డబ్బు అతనికి ఎల్లావచ్చిందో ప్రభుత్వానికి కావాలి."

"కాంగ్రెసువారు ధనం సంపాదించటంపట్ల నా అభ్యంతరం ఏమీలేదు. కాని ప్రజలు చెడిపోవటం తగదు. కనీసపక్షం పార్టీ ప్రభుత్వాన్ని నిర్వహించరాదు. ముఖ్యంగా ఆ కారణం వల్లనే నేను కొత్తపార్టీని స్థాపించడానికి పూనుకున్నాను. అధికారం కోసం, పదవులకోసం ప్రాకులాడేవారు స్వతంత్రపార్టీలో చేరవద్దని కోరుతున్నాను. త్వరలో అధికారం పంపాదించాలనికోరేవారు ఈ పార్టీని విడిచి వెళ్ళవచ్చు."

"స్వతంత్రపార్టీని ఏర్పాటు చేయటానికి మరొక కారణంకూడా ఉన్నది. నిర్బంధ విధానాన్ని అమలు చేయటం ద్వారా ప్రజలపరిస్థితులను బాగుపరచవచ్చునని కాంగ్రెసుపార్టి భావిస్తోంది. సామ్యవాదం అంటే నిర్బంధ విధానాల ద్వారా ప్రజలను ఉద్ధరించటమని కాంగ్రెసు ప్రభుత్వం నిర్వచనం కాని నిర్బంధ విధానాలద్వారా ఏ పని జరగదని స్వతంత్రపార్టీ భావిస్తోంది. ఉత్తమ విద్య, శిక్షణ సౌకర్యాలు కలిగించితే ప్రజలు మంచివారుగా తయారవుతారు. ఉపాధ్యాయులను, విద్యార్థులచేత నడిపించడానికి వానిని కొడితే, వాడు విధేయుడుగా మూర్ఖుడుగా తయారవుతాడో, ఆవిధంగానే ప్రభుత్వం నిర్బంధ విధానాలను అనుసరిస్తే, ప్రజలు చటాలనుంచి తప్పించుకొనటానికి ప్రయత్నిస్తారు.

"సహకార వ్యవసాయ సంఘంలోని సభ్యులకు, తమ భూస్వాతంత్ర్యాన్ని ఏవిధంగా తిప్పించుకోవాలో తెలుసు. ఈ సభ్యులచేత తిహసీల్దారు పనులు చేయించవలసి ఉంటుంది. ధనవంతులు పనులుచేసుకుండా తప్పించుకునేందుకు తిహసీల్దారుకు లంచాలు ఇస్తారు, దానితో ధనవంతులలభంగోపం అతీతుడు పేదలచేత పనులు చేయించవలసి వస్తుంది. పంటలకొరకు సోమరిపోతుగా తిరిగినవానికి, కష్టపడి పనిచేసినవానికి ఒకేరకంగా లాభం వస్తుంది."

సహకార సంఘాలవల్ల అనేక ప్రయోజనకరమైన పనులు జరుగుతాయి. సహకార వ్యవసాయం మాత్రం సాధ్యంకాదు. పంటలు ఎక్కువగా పండించాలనే ఆశయంతో కాంగ్రెసుపార్టీ సహకార వ్యవసాయాన్ని ప్రవేశపెట్టినా, వారు అనుసరించే విధానాలవల్ల ఆ ఆశయం నెరవేరదు. సామ్యవాద విధానాలను అమలుపరించినట్లయితే పట్టణాలలో ధాన్యం కొరత ఏర్పడుతుంది. దీనితో నిర్బంధంగా చేపట్టిన అమలు జరుపవలసి వస్తుంది. ప్రజలు ఇబ్బందులకు గురి అవుతారు."

విదేశాల ఋణాలు

"ఈనాడు మనదేశం విదేశాలకు వేలకొలదీ కోట్లరూపాయిలు ఋణపడి ఉన్నది. ఈ ఋణం అంతా ఎంతో ప్రభుత్వానికి తెలియనిపరిస్థితిఏర్పడింది. అసలు దీనిక్రింద చెల్లించవలసిన వడ్డీ ఎంతోకూడా లెక్కచూడలేక పోతున్నాము. దురాశవల్ల కలిగిన పరిణామం ఇది. ఈ కారణంచేతికూడా ప్రజలకు స్వతంత్రపార్టీ అవసరమైంది. ఈపార్టీ బలం దీనిలో చేరేయత్నాలు నుంచి చెడ్డల మీద ఆధారపడి ఉంటుంది. మంచి వాళ్ళందరు కాంగ్రెసులో ఉన్నారనే భావం సాధారణంగా కనిపిస్తోంది. చాలా తక్కువమంది మాత్రమే ధైర్యంగా కాంగ్రెసునుంచి వైదొలగి స్వతంత్రపార్టీలో చేరారు. మాట్లాడటం, వాగ్దానాలు చెయ్యడం కాంగ్రెసుపార్టికి బాగా తెలుసు. ప్రభుత్వానికి వెరచి ప్రజలు స్వతంత్రపార్టికి విరాళాలు సరిగ్గా ఇవ్వటంలేదు. వచ్చే ఎన్నికలలో ఈపార్టీ ప్రతినిధులు పోటీచేసి లోక్‌సభలో అధికస్థానాలను గెలుచుకోగలిగేందుకు ఉదారంగా విరాళాలు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను."

రంగా సామర్థ్యం

పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా సామర్థ్యాన్ని రాజాజీ ప్రశంసించారు. ఆయనను అంతా బలపరచాలని అన్నారు. తరమ రాజకీయపక్షాలను మార్చేవారినిగూర్చి అంతిగా పట్టించుకోవలసరంలేదని సూచించారు.

వ్యక్తిగత వ్యవహారాలలో ప్రభుత్వజోక్యం తగదు

శ్రీ కృష్ణమ్మ తమ అధ్యక్షోపన్యాసంలో ఇలా చెప్పారు: "ప్రజల అభ్యుదయం, శ్రేయస్సు, సౌఖ్యం వ్యక్తుల సృజనశక్తిమీద ఆధారపడివున్నది. ఇందుకు అనుకూలపరిస్థితులు సృష్టించుకోవాలి. వ్యక్తిగత వ్యవహారాలలో ప్రభుత్వానికి మితిమీరిన జోక్యంవుండరాదు. ప్రభుత్వానికి, ప్రజలకుసర్మబుద్ధియందు విశ్వాసం ఉండాలి. అనవసర శాసనాల ద్వారాగాని, నిర్బంధాల ద్వారాగాని వ్యక్తిగత వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యంకలిగించుకోరాదు."

"కాంగ్రెసు నాయకులు గాంధేయులని, సోషలిజాన్ని వరించారు. సోషలిస్టులు అయితేనే అభ్యుదయవాదులు అనీ తేలితే అభ్యుదయ నిరోధకులనీ అంటున్నారు. కాంగ్రెసువారు అనుసరిస్తున్న సోషలిజం అంటే ప్రతిదీ ప్రభుత్వపరంకావటం అన్నమాట. ఇలాంటి విధానాన్ని ప్రజాస్వామ్యమనగలమా? నిజానికి నేడు మనదేశంలో ఉన్నది ఏకపార్టీ ప్రజాస్వామ్యం. ఇంకా చెప్పాలంటే నెహ్రూ నియంతృత్వం. కాంగ్రెసుపార్టి పార్లమెంటును తన ఆధీనంలోకి తెచ్చుకున్నది. ఆపార్టి వాళ్ళకుకూడు కాంగ్రెసును తన అధీనంలోకి తెచ్చుకున్నారు."

"ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే జాతీయ దృక్పథముగల రెండుపార్టీలు అవసరమని అందరూ అంగీకరించవలసినదే. కాని కాంగ్రెసువారి అభిప్రాయం అదికాదు. తమకునచ్చని అభిప్రాయం నెల్లడించినవారు ఎవరైనా అతనిని ఇష్టపడకలాంటి వాడనీ, అధ్యుదయ సరోధకుడనీ అభివర్ణించడానికి వారు సంకోచించరు."

"గరిష్ఠ వ్యక్తిస్వాతంత్ర్యం, కనిష్ఠ ప్రభుత్వజోక్యం స్వతంత్రపార్టీముఖ్యాశయాలలో ఒకటి. వ్యక్తిస్వాతంత్ర్యాన్ని కోరే ప్రతివ్యక్తి ఈపార్టీలో చేరవచ్చు. ప్రజాస్వామ్య రక్షణకై ఈపార్టీ నియంతృత్వ శక్తులపై తిరుగుబాటు చేస్తోంది."

శ్రీ రాజగోపాలాచారికి రైల్వే సేవనేపథ్య ప్రశ్నోండమైన స్వాగతం లభించింది. సుమారు వెయ్యిమంది విద్యార్థులు, రైతులు, న్యాయవాదులు వచ్చారు. శ్రీయుతులు భూపతి రాజా సుబ్బతాతిరాజు, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, దామరాజు వెంకట్రావు, మాలే కృష్ణారావు, పమ్మనాభిం, మలు పట్ల శివరామశాస్త్రి పి. వి. కోటేశ్వరరావు, డి. ఎస్. సుబ్రహ్మణ్యం, కొమ్మారెడ్డి బాపయ్యచౌదరి మొంటి రాఘవయ్య మొదలైనవారు, శ్రీయుతులు ఎన్. జి. రంగా రాజారావు కిరవాడి రామచంద్రారెడ్డి, గొర్రెపాటి వెంకట సుబ్బయ్య, ఎం. వి. శాస్త్రి తేళ్ళ కృష్ణమ్మ మొదలైన స్వతంత్రపార్టీ నాయకులు రాజాజీకి స్వాగతం చెప్పారు. (స్వ. బి.)

1958-59 లో 2368 అగ్నిప్రమాదాలు

సహాయ చర్యలకు రు 7 లక్షల ఖర్చు

హైదరాబాద్, ఫిబ్రవరి 27: ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఇవాళ శాసనసభలో శ్రీయుతులు స్వర్ణ వేమయ్య, పి. రాజగోపాల నాయుడుగార్లకు 1958-59లో 2368 అగ్నిప్రమాదాలు సంభవించినట్లు చెప్పారు.

ఈ ప్రమాదాల సందర్భమున సహాయ చర్యలకు రు 7,16,085 లు బాధితులకు కలప సరఫరా చేసినిమిత్తము రు 21,968 లు ఖర్చు అయినట్లు మంత్రి తెలియజేశారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు - ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 9]

బుధవారం, మార్చి 2

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40 భక్తి రంజని 7-15 కె. సీతారామయ్య 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతపాఠం.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 మహిళాలోకంలో 1-30 లయ విన్యాసం 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉ. వా. 2-20 ఉన్నత పాఠశాలకు ఉర్దూ 2-50 వాతావరణ సూచన, 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 వార్తాధిక (ఉర్దూ) 7-15 ప్రసంగము (హిందీ) 7-30 రేడియో వార్తాబాహిని 7-40 విరామ సంగీతం 7-45 ఆంగ్లంలో ప్రసంగం 8.00 తెలి వాటిక 8-30 ఢిల్లీ నుంచిరిలే 8-50 సుగమ సంగీత్ 9-15 కా. వా. 9-30 హిందూస్థానీ సంగీతచేరి 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6 30 ఎవలె

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎవలె 2-10 నాదస్వరం 2-20 కె. సీతారామయ్య 2-50 వాతావరణ సూచన, 3-45 ఎవలె.

(60.14 మీటర్లు)

సా॥ 5.00 ఎవలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 ఎవలె 9.15 లలిత్ సంగీత్ (విజయవాడనుండి రిలే) 9 30 ఎవలె 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 వాద్య సంగీతము, 6-40 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే), 7-15 హైదరాబాద్ ఎవలె, 7-45 సంగీత శిక్షణ, 8-15 హిం. వా.

మ॥ 11 ఉన్నత పాఠశాలలకు, 2.30 కార్మికుల కార్యక్రమము, మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే.)

సా॥ 5 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7 15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కడమోవార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే), 7-40 లలిత సంగీతం, 8 హైదరాబాద్ ఎవలె. 8 30 ఢిల్లీనుంచి రిలే, 8.50 టి. పి. సుబ్రహ్మణ్యంపిళ్ళై నాదస్వరం, 9-15 లలిత సంగీతం, 9-30 సాయి బాబా చరిత్రము, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 తుకి ప్పాదల ఎళి 7-10 కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 త. వా. 7-30 ఎస్. వి. పార్థసారథి 8 మధురగీతం.

మ॥ 12-30 గ్యాయిక పాఠశాలలకు (తమిళము) 1 పెణ్ణులకు 1-30 గాన సుంజరి 1-40 హిం. వా. 1-50 సంగీత సుంజరి 2 త. వా. 2-10 ఉన్నతి పాఠశాలకు (తమిళము) 2-40 వాతావరణ సూచన.

సా॥ 5-30 బి. గుర్కిలి: వీణ 6-05 ప్రాంతీయ వేయిదిగళ్ 6-15 గ్రామస్థులకు (తమిళము) 7-15 త. వా. 7-30 మీనాక్షమ్మకు జవాబులు (తమిళము) 7 45 తిరుచ్చిరిలే 8 చిత్తూరు వి. రామచంద్రన్ 8-30 ఢిల్లీనుంచి రిలే 8-50 వాద్యసంగీతం 9 ఎస్. శేషయ్యన్, ఎస్. శంకరన్ 9-30 సంగీతవల్లకి 9.45 జె. ఎస్. సుబ్రహ్మణ్యం: నాదస్వరం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎవలె, 7-15 వాద్య సోష్టి, 7-30 ఎవలె 8.00 అం. వా.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం (తమిళము), 12-30 ఎవలె, 1.00 కదంబం, 1-30 అం. వా. 1-40 గీతసుంజరి, 2-00 మధురగీతం, 2-10 ఎవలె.

(211.3 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము 5-50 స్థానిక ప్రకటనలు, 6-00 అం. వా. 6-05 ఎవలె, 6-15 కార్యక్రమ వివరణ (తమిళము), 6-20 కదంబం. 7-15 బృందగానం, 7-30 ప్రసంగము. 7-40 'రాగ విశ్లేషణ' 8-00 వాటిక (హైదరాబాద్ నుండి రిలే). 8-30 జి. కేహిం. 9-15 మద్రాసులో ఈ వారం 9-25 వాద్య సంగీతం, 9-40 పాశ్చాత్య సంగీతం, 10-30 ప్రసార సమాప్తి.

ఫిబ్రవరి 26 వ తేదీన న్యూఢిల్లీలో జాతీయ క్రీడోత్సవంతోపాటు జరిగిన వెయిట్ లిఫింగ్ పోటీలలో లైట్ హెవీ వెయిట్ తరగతిలో పాల్గొని ప్రెస్‌రీతిలో 2,11½ పౌనులు ఎత్తిన శ్రీ కామినేని ఈశ్వరరావు (స్వేచ్ఛానగర్, కంకిపాడు). ఈ బరువు మొత్తం ఆసియాకే కొత్తప్రమాణం. ఈ పోటీలలో ఆసియాప్రమాణం సాధించిన యోధుడు ఈ ఆంధ్రప్రముఖుడు ఒక్కడే లైట్ హెవీవెయిట్ కంటె బరువైన తరగతులలోకూడా ప్రెస్‌రీతిలో అంతబరువు భారత్‌లో ఇంతవరకు ఎవరూ ఎత్తివుండలేదు. స్నాచ్ (256½), మొత్తం (860) లలోకూడా ఆయన కొత్తజాతీయప్రమాణాలను సాధించివున్నారు.

క్రీడారంగం

జాతీయ క్రీడోత్సవం సమాప్తి:

లాంగ్‌జంప్‌లో ఆంధ్రుని ప్రజ్ఞ: మిల్ఖా రికార్డులు

కుస్తీపోటీలు: మిగిలిన ఫలితాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: నాలుగురోజులపాటు ఇక్కడ జరిగిన జాతీయ క్రీడోత్సవం నేటితో సమాప్తమైనది. నేడు ఎథ్లెటిక్‌పోటీలలో సాయుధసేనల ప్రతినిధి శ్రీ మిల్ఖాసింగ్ 100 మీటర్ల, 400 మీటర్ల పరుగుపందెంలో ఆసియా ప్రమాణాలను అధిగమించారు.

ఆంధ్ర ఎథ్లెట్ శ్రీ బి. వి. సత్యనారాయణ చెన్నరాష్ట్రం తరఫున పోటీచేసి లాంగ్‌జంప్‌లో ప్రథమస్థానం వహించారు. రోమ్‌లో జరిగే ప్రపంచ ఒలింపిక్‌పోటీలకు ఎథ్లెటిక్‌సమాఖ్య నేడు తాత్కాలికంగా ఎన్నుకొన్న 26 మందిలో ఈ రైల్వే ఉద్యోగికూడా కలడు.

ఎథ్లెటిక్ పోటీలలో మొత్తం 22 కొత్త జాతీయ ప్రమాణాలను నెలకొల్పారు. పురుషులు 18, స్త్రీలు రెండు, బాలురు నాలుగు, బాలికలు మూడు రికార్డులు స్థాపించారు.

పురుషులు సాధించిన 18 రికార్డులలో ఒక్కసాయుధ దళాలవారి పతిభవల్లనే 10 దక్కినవి.

భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు శ్రీ రాజా భలేంద్రసింగ్ నేడు 19 వ జాతీయ క్రీడోత్సవం సమాప్తమైనట్లు ప్రకటించారు.

పెటి ఫైనల్సు పోటీల ఫలితాలివి.

ఎథ్లెటిక్స్

పురుషులకు జరిగినవి:

లాంగ్ జంప్: (1) శ్రీ బి. వి. సత్యనారాయణ (చెన్నరాష్ట్రం తరఫున పోటీచేసిన ఆంధ్రుడు); (2) సి. శంకరన్ (మద్రాసు); (3) పాడిలాల్ (ఢిల్లీ) 23 అ. 10½ అం.

పరుగు: 100 మీటర్లు: మిల్ఖాసింగ్ (సర్వీసెస్) 10 4 సె. (జాతీయ, ఆసియా ప్రమాణాలకంటె మెరుగైనవి గాలివాలు హెచ్చుగా వున్నందువల్ల దీనిని ప్రమాణంగా పరిగణించరు.)

400 మీ: (1) మిల్ఖాసింగ్ (సర్వీ) 46.1 సె. (జా. రి.).

1500 మీ: (1) అమృత్ పాల్ (సర్వీ) 57.6 సె.

4×100 మీ. రిలే: (1) సర్వీసెస్ 42 1 సె. (జా. రి).

4×400 మీ. రిలే: (1) సర్వీసెస్ మూడునిమిషాల 12.6 సెకండులు (జా. రి).

110 మీ. హర్డిల్స్-(1) జగ్ మోహన్ సింగ్ (పం) 14.5 సె. (జా. రి.తో సమానం).

3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్: (1) పాణ్ సింగ్ (సర్వీ) 9 ని. 7.8 సె. (జా. రి.).

స్త్రీలకు జరిగినవి: 100 మీ. పరుగు. స్త్రీల డిసొజా (బొం) (1) సి. పాయిస్ (బొం) 12.8 సె. (జా. రి॥తో సమానం).

జావిలిన్ త్రో: (1) ఐ. జె. జేవన్ పార్క్ (రాజస్థాన్) 145 అ. 5 అం. (జా. రి).

బాలురకు జరిగినవి: 100 మీ. పరుగు: (1) మేరీ డిసొజా (బొం) 13.1 సెకండ్లు.

4×100 మీ. రిలే: (1) ఢిల్లీ 54 సె. (జా. రి).

బాలికలకు జరిగినవి: 100 మీ. పరుగు: మహమ్మదీ హుసాద్ (యు. పి.) 11.5 సెకండు.

4×100 మీ. రిలే: (యు. పి.) 46.4 సె. (జా. రి. తో సమానం).

110 మీ. హర్డిల్స్-(1) ఎస్. కె. అవిరి సేకర్ (బొం) 15.5 సె. జా. రి. అవగా కొత్త జాతీయ రికార్డు.

ప్రపంచం పోటీలకు తాత్కాలికంగా క్రింది 26 మందిని ఎన్నుకొన్నది. వీరినుంచి తుదిజట్టును తదనంతరం ఎన్నుకొంటారు:

గత ఒలింపిక్స్‌లో కనీసం ఆరవ స్థానంవారితో సమప్రతిభ చూపినవారు: మిల్ఖాసింగ్ (100, 200, 400 మీ. పరుగు); హవల్దార్ లాల్ చంద్ (మరాథాన్); జగ్మోహన్ సింగ్ (110 మీ. హర్డిల్స్); జోరాసింగ్ (20 కిలో. మీ. 50 కి. మీ నడక); అజిత్ సింగ్ (50 కిలో. మీ. నడక).

కైవసీస ప్రమాణాన్ని యించుకొందుకొనని వారు, ఆ ఫీ వృద్ధికి అర్హులు వున్నవారు:

శ్రీ బి. వి. సత్యనారాయణ (లాంగ్ జంప్), టి. ఆర్. జోషి (100 మీ. పరుగు), మాఖన్ సింగ్ (100, 200 మీ. పరుగు) దాల్జిత్ సింగ్, నిల్వీరా (400 మీ. పరుగు), అమృత్ పాల్ (800 మీ. పరుగు), శ్రీ చంద్ (100 మీ. హర్డిల్స్), డబ్ల్యు. ఎస్. ఉస్మానీ (400 మీ. హర్డిల్స్), అజిత్ సింగ్, సరణ్ జిత్ సింగ్ (హైజంప్). భోరీ సింగ్, మొహీందర్ సింగ్, రాజ కుమార్ (హాల్ సెప్ జంప్). రామచంద్రన్. గుర్దీప్ సింగ్ (పోల్ వాల్ట్), గుగు బచన్ సింగ్, లస్కర్ సింగ్ (డిస్కస్), జె. బి. జోసెఫ్ (4×400 మీ. రిలే).

స్త్రీలు: స్టీఫీ డిక్సొజ (200 మీ. పరుగు), ఐ. జె. దేవన్‌పోర్ (జావిలిన్ త్రో), సి పాయిస్ (100 మీ. పరుగు).

ఏప్రిల్ మొదటివారంలోపీరికిమూంట్ ఆబూలో కాని, పూనాలో కాని వీరికి శిక్షణ-శిక్షణం నిర్వహిస్తారు. ఆపిమ్మట రోమ్ ఒలింపిక్ పోటీలకు తుది జట్టు ఎన్నుకొని వారికి బెంగుళూరులో కాని, పూనాలో కాని తిరిగి శిక్షణ నిస్తారు.

ఇద్దరు అమెరికన్ శిక్షకులు శిక్షణకు నియోగించబడుతారు. ఒలింపిక్ పోటీలు ప్రారంభమయ్యే తేదీకి మూడువారాలు ముందు ఈ భారతీయ ఎథ్లెట్ లను పంపవలెనని సమాఖ్య అభిలషిస్తున్నది.

కుస్తీ పోటీలు

కుస్తీ పోటీలలో గెలుపొందిన వారి వివరం తరగతివారీ తెల్పుతున్నాము:

బాంటమ్: పి. హెచ్. షెడ్గ (బొం)

లైట్ వెయిట్: గ్యాన్ ప్రకాష్ (ఢిల్లీ)

మిడిల్ వెయిట్: డామోదర్ (సర్వీ)

వెల్టర్: ఉదయచంద్ (సర్వీ)

లైట్ హెవీ: సురజ్ భాన్ (ఢిల్లీ)

హెవీ: లీలారామ్ (సర్వీ).

బీహార్‌పై మైసూర్ ఆధిపత్యం

రంజీ క్రికెట్ పోటీ

జంషెడ్పూర్, ఫిబ్రవరి 28: నూరు పరుగులపాటు జరిగిన నేటితో

గుంటూరులో రైలుగేటువద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి

పి. డబ్ల్యు. డి. మంత్రిచే ప్రారంభోత్సవం

మిగతా పట్టణాలలో కూడా వంతెనల నిర్మాణానికి కృషి: శ్రీ దురానీ వెల్లడి

గుంటూరు, ఫిబ్రవరి 29: గుంటూరు - అనురావతి రోడ్డు మీద 0/4 వ మైలు వద్ద రైల్వే లెవెల్ క్రాసింగ్ ఓవర్ బ్రిడ్జిని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు నిన్న ప్రారంభోత్సవం చేశారు. గుంటూరు పౌరుల చిరకాల వాంఛ ఈడేరింది.

రు 6, 85 000ల ఖర్చుతో రైల్వే శాఖ గుంటూరు పురపాలక సంఘం సహకారంతో ప్రభుత్వం దీన్ని నిర్మించింది. యీ ఓవర్ బ్రిడ్జిని ఈ వంతెన నిర్మాణం పనికి 1958 ఆగస్టు 4 వ తేదీన అప్పటి రహదారుల శాఖ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. నిన్నటినుంచి యీ వంతెనమీద రాకపోకలు ప్రారంభమై గుంటూరు పౌరుల చిరకాల మనోవాంఛ తీరినట్లయింది. ఇంతవరకూ యీ లెవెల్ క్రాసింగ్ వద్ద రైలు గేటు ఉండేది. కనీసం పాలు కొన్నిసార్లు రైలు గేటును మూసేస్తూండడం మామూలు. అందువల్ల కడియం లొమ్మి గింటే నుంచి పద్మావతి కాలనీ వరకూ పాయంకాలం కాలు గడిపేటప్పుడు ఈ గేటు వద్ద అటూ ఇటూ మోటారు కార్లూ, సైకిళ్లూ, వాహనాలూ, విద్యార్థులూ, ఉద్యోగులూ చాలాసేపు అట్లా నిలబడి ఉండాల్సి వచ్చేది. ఈ ఇబ్బందిని ప్రభుత్వం గమనించి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక లో గుంటూరు, భీమవరం లెవెల్ క్రాసింగ్ ఓవర్ బ్రిడ్జీల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించినదనీ, ఈ వంతెన నిర్మాణం పూర్తి అయినదనీ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సత్యనారాయణ రాజు స్వాతంత్ర్యదినోత్సవ రోజున ప్రధాన ఇంజనీరు శ్రీ ఎన్. దురానీ వివరించారు. విజయవాడ, తెనాలి, ఏలూరు, పామర్రు కోట, విజయనగరం, అనంతపురం చీరాల చిత్తూరు వంటి పట్టణాలలో ఇటువంటి వంతెనల నిర్మాణం ఎంతైనా అవసరమని శ్రీ దురానీ అన్నారు.

ఇటువంటి వంతెనల నిర్మాణం ప్రభుత్వం తలపెట్టినంత మాత్రానే జరగదు. రైల్వేశాఖ. పూనుకోవడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు భరించడానికి అంగీకరించి, డబ్బు కేటాయించితేనే పాత్రములుతుందని ప్రధాన ఇంజనీరు వివరించారు. అందరి సహకారంతో త్వరలోనే ముఖ్యమైనట్టి మిగిలిన వంతెనలు ఇటువంటి వంతెనల నిర్మాణం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ఓవర్ బ్రిడ్జి కోసం పబ్లిక్ ఇన్ఫర్మేషన్ శాఖ ఏర్పాటు చేసిందనీ, ఇంజనీరింగ్, వ్యవసాయం, వైద్యశాస్త్రం, ఆర్థికశాస్త్రం మొదలైన విషయాలలో శిక్షణల స్తుంది వైద్యవిద్యకు ఐదు సంవత్సరాల కోర్సు, ఇతర శాస్త్రాలకు రెండు సంవత్సరాల కోర్సులు ఏర్పాటు చేస్తారు. ఈ ఏడు విశ్వవిద్యాలయంలో 500 మంది విద్యార్థులకు ప్రవేశం లభిస్తుంది. క్రమేణా రెండు నుంచి 4 వేల మంది పాఠశాల విద్యార్థులను చేర్చుకుంటారు.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలకు చెందిన పలువురు అధ్యాపకులు, ప్రజలు రష్యన్ విజ్ఞాన శాస్త్ర సంస్థలలో తమకు ఎక్కువ సౌకర్యాలు కలిగించాలనీ, దీని వల్ల ఇక్కడ నుండి రెండు అణులను తగ్గించారు. వ్యాపారం మందగించడమే ఇందుకు కారణం. జనవరి 5వ తేదీన పట్టణంలోని అన్ని హోటళ్ళు ధరలు పెంచాయి. ఇప్పుడు కొన్ని హోటళ్ళు మాత్రం తగ్గించాయి. (స్వ. వి.)

విజయనగరం గీతా నృత్య కళామందిర్ వారు ఇటీవల ఢిల్లీ ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనలో నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఆ సందర్భంలో కళాకారులంతా భారత ప్రధాని భవనానికి వెళ్ళి శ్రీ నెహ్రూను దర్శించారు. చిత్రంలో శ్రీ నెహ్రూ, నృత్య దర్శకుడు శ్రీ నంపల్ కుమార్, తదితర కళాకారులు వున్నారు.

వ్యక్తుల పేరిటకం పెరుగుదల

నేటి పన్నుల విధానంపై ఆర్. ఎం. రుయా వాఖ్య

బొంబాయి, ఫిబ్రవరి 28. "భారతదేశంలో నేడు కంపెనీల సంపద నానాటికి పెరుగుతున్నది. వ్యక్తులు క్రమక్రమంగా పేదవారై పోతున్నారు." ఇది నేటి పన్నుల విధానం ఫలితమని భారతి వాణిజ్యసంఘాల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. రుయా నే డిచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. నేటి పన్నుల విధానంకింద కంపెనీల లాభపరమైన పనులను ప్రభుత్వం నుంచి పనులు కంగా పొందుతున్నవి కొని, వ్యక్తులు కష్టపడి పనిచేసి, అధికంగా ఆర్జించడాన్ని ప్రోత్సహించడం లేదన్నారు.

అంకితిని తొలగించడానికి, పన్నుల ఎగవేతను నివారించడానికిగా, ఆదాయం పన్ను చట్టం నిబంధనలు సవరించి, అలాంటి వారిపేర్లు ప్రకటించాలని ప్రభుత్వం చేస్తున్నయోచన వ్యక్తమైనదికొదని, అదనంగా అది దురుపయోగం కొనగలదనికూడా శ్రీ రుయా చెప్పారు. వ్యాపార, పారిశ్రామిక వర్గాలపట్ల ప్రభుత్వానికి అపనమ్మకం కలవడానికి ఇదొక నిదర్శనమన్నారు. ఈవిధానం వల్ల మార్కెట్ లో వ్యక్తులు ఎరపతి పడిపోగల ప్రమాదం వుందన్నారు. పరిపాలనా యంత్రంలోను దుర్భిక్షభరితంలోను మార్పు వచ్చినప్పుడు ఇలాంటి ఏర్పాట్ల అవసరం వుండదన్నారుకూడా.

ప్రజామిత్ర విశ్వవిద్యాలయం

ఆసియా ఆఫ్రికా విద్యార్థులకై మాస్కోలో ఏర్పాటు

